తెల్లవారింది. బండొకటికట్టించుకొని ముగ్గురం బయల్దేరాం యింటికి. రాత్రిజరిగినసంగతి వీళ్ళతో చెప్పేను. రెండుచేతులతోటి కడుప్పట్టుకుని అదేనవ్వు. ,,మీనవ్వుకేమిగానీ యిక్కడికి వచ్చినట్లు తెలియనియ్యకండేసుమీ మానాన్నగారికి? ఆయనకి అసలు ముక్కుని మూడుతట్టల కోపంవుంటుంది. యీసంగతి మీకూ, నాకూ, యీనెరజాణకీ తప్ప యింకెవ్వరికీ తెలియదు. మానాన్నగారికి తెలిస్తే ముక్కుపొడుం నూరుకునే కర్రపట్టుకొస్తారు.

# సిల్కు సూట్.

క్రొవ్విడి సత్యసుందరరావు.

నాకు ఉండ్రాళ్ళంటే చాలఇష్టం. విఘ్నేశ్వరుని చవితి వెళ్ళి 5,6 మాసాలయింది. ఇంతట్లో ఎలాగరా ఉండ్రాళ్లుతినడం అని ఆలోచిస్తున్నా. నాపరీక్ష పేసయిందని కబురొచ్చింది. దొరికిందిరా సందనుకొన్నాను. నాకు విఘ్నేశ్వరుని మీదకన్న ఉండ్రాళ్ళమీదే భక్తెక్కువలెండి. బాబోయి తూబొడ్డు లెంపలు వాయించుకొంటా అలాంటే విఘ్నేశ్వరుడు వీబ్బద్దలుగొడతాడు. నాడిదుంపతెగ వాడసలే మంచివాడుకాడుకూడాను. విఘ్నేశ్వరుడంటే నాకు మాచెడ్డభయం ఎప్పుడుపడతాడో మీదని ఆబొజ్జతో. చంద్రుడు వీణ్ణిచూచి నవ్వతేనే అంతకోపమొచ్చింది. మన మిలావ్యాఖ్యానాలు చేస్తే ఎంత కోపమొస్తుందో. బాబోయి వీడికిఉండ్రాళ్ళు పోస్తానన్నా, పొయ్యకపోతే వచ్చేపడుపరీక్ష ఫెయిల్ చేస్తాడేమో, బాబోయి వీడికి రొఖంగానే పారెయ్యాలి ఓపభయో అరవయో ఉండ్రాళ్ళు అరువుపనికిరాదు వాడికి అనుకుంటున్నా. ఇంతట్లో విఘ్నేశ్వరుడు ప్రత్యక్షమయ్యాడు పెద్దతొండము పెద్దబొజ్జతో, ఓఎలకపిల్లమీద. నేను విఘ్నేశ్వరుణ్ణి చూడగానే నమస్కరించాను మళ్ళా నమస్కరించాడాయన. నేను ఆయనని తీసికెళ్ళి నారూములో కూచోబెట్టేను.

విఘ్నేశ్వరుడు ,,ఒరేయి కొంచెం మంచినీళ్లు ఇయ్యరా,' అన్నాడు, ఇచ్చేను రాగిచెంబుతో.

,,వెధవరాగిచెంబుతో ఏమిటిరా వెండికప్పుతో ఇయ్యకూడదురా ఒరే ఎంచేతంటే అలా అన్నాను చెబుతావిను. మేముకూడా సివిలిజేషన్ నేర్చుకుంటున్నాము. మానాయన ఇప్పుడు విబూదిపూసుకోడం మానేశాడు. ఫేస్పౌడరద్దుకుంటాడు లేకపోతే స్నోపులుముకుంటాడు. ఆయన కూడా ఇప్పుడు జటలుతీసేసుకొని క్రాపింగెట్టుకున్నాడు. పొద్దున్నేలేచి బెడ్ కాఫీ తాగేస్తాడు. లేకపోతే 5,6 ఇడ్డెన్లు కొట్టేస్తాడు, తరువాతమంచి నీళ్ళెక్కించేస్తాడు. ఇపుడు ఆయన చర్మంకప్పుకోటంలేదు. పంచి సైకల్ కట్ కడతాడు కాలికి స్లిప్పుబూటు తొడుగుతాడు పైనషర్టు వేసుకుంటాడు పెన్నిసుకాలరిది. చొక్కాలు చెవులకు క్రిమెన్సు పిన్నుతగిలిస్తాడు. తరువాత సభచేస్తాడు. మునుపు స్మశానాల్లో ఉండేవాడు మాబాబు. ఇప్పుడవి వదిలేసి డార్జిలింగు కొండమీద పెద్ద మేడ కట్టించి అందులో ఉన్నాడు. మానాయన గారి అంకుశం శూలం అసలు. ఇప్పుడాయన పిస్తోలు, వాడుతున్నాడు. మీలున్నా మార్చేశాడు కంప్లీటుగా. ఇపుడు బంగాళాదుంప వేపడం

488

ఉల్లిపాయవేసి, అలాచేస్తేగాని మాఅమ్మను శపిస్తానంటాను.
ఇందుకైకూడా వేపడాలు సైనూడిపాక్ ఇడ్డెను టీ ఉప్మా, అరటికాయబజ్జి, కారబ్బూంది మొదలగునవి అలవాటుచేసుకొన్నాడు యజ్ఞములు ఎవ్వడుచెయ్యకపోబట్టి. యజ్ఞాలుఎవరేనాచేస్తే అయనకు ఎలాగో రోజెళ్ళిపోయేది. తన Peons కి వంటచేతకాదుట. అందుచేతభూలోకంలోకేపంపిస్తున్నాడు వాళ్ళని Cooking trainingకి మానాన్న కూడా. కొందర్ని అలాగే ట్రియినింగుకు పంపించేడు ఒరేయి చాలాఉందిరా కథమళ్ళావచ్చినపుడు చెపుతాను. ఎవరేలా అగోరించినా సరేనా ఉండ్రాళ్ళుతిండంమాత్రం నేమానలేదు.

అవునుగాని నాఉండ్రాళ్లమాటేంచేసేవ్? అందుకోసమే నేవచ్చాను నీపరీక్ష పేసుచేయించాను చూశావా మరి'' అన్నాడు.

„చిత్తంమహాప్రభూ అలాగేపోస్తాను మీకు ఉండ్రాళ్ళు?

ఒరేయి నువ్వు ఎప్పుడుపోస్తావో ఉత్తరం రాయి అనిఓకాయితంమీాద రాసి ఇచ్చేడు ఎడ్రెస్ తనది. అందులో విఘ్నేశ్వరుడుగారు జార్జిలింగు.

c/of మహేశ్వరుడుగారు అని ఉంది.

„ఒరే నాకుమధుపర్కములు పని చేయటంలేదు. First class సిల్కుసూట్ కుట్టించాలి లేకపోతే ఒచ్చేయేడు నీపరీక్ష ఫేలుచేస్తాను. అలా చేస్తే పాస్ చేస్తాను.

„చిత్తంబాబూ అలాగే కుట్టిస్తాను'' అన్నాను „సరే'' అని మాయమయ్యాడు.

నా ఉండ్రాళ్లసంగతి తరువాత మనవిచేసుకొంటాలెండి.

---

# స్త్రీహృదయము.

లక్ష్మణదాసునాయుడు.

భార్య:—ఏమండోయ్, యివ్వాళ్ల మదన్ థియేటర్సువారు శైలామజ్నూ టాకీ ప్రదర్శించుతారట.

భర్త:—అయితే నేమంటావ్?

భార్య:—అనే దేమున్నది. మనమిద్దరము Attendance వెయ్యాలనే.

భర్త:—అబ్బే, అదంత మంచికథగాదు. దాన్లోలవర్సు ఇద్దరు చాలకష్టాలకు లోనై ఆఖరున మరణించుతారు.

భార్య:—అట్లయితే నాకుమిక్కిలియిష్టము. కామునకు రిరువురుచివరనసుఖపడే Plot నాకంతరుచించదు.

భర్త:–అవునులే. Tastes differ widely అన్నారు. నేనుదుఃఖాంతములగు కథలను డిస్‌లైకుచేస్తాను. నీకంతగా వెళ్ళాలనివుంటే వెళ్లు. నన్నుమాత్రము ట్రబుల్ చెయ్యొద్దు.

భార్య:—నేనుపొరుగింటి మాణిక్యమ్మతో కలిసిపోతానులెండి. నాకు చూడాలని చెడ్డసరదాగా ఉంది.

భర్త:—సరే, అట్లేకానిమ్ము.

మధుసూదన్‌యొక్క భార్య మణి. ఇరువురు విశాఖపట్టణములో ఒంటరిగాపురము చేస్తూన్నారు. మధుసూదన్‌కు పాతికేళ్ళు. కోఆపరేటివ్ బ్యాంకులో గుమాస్తాగిరి చేస్తున్నాడు.

489